క్లుప్తంగా

జీపీ సిబ్బందికి బీమా

బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బందికి పోస్టల్‌శాఖ ద్వారా ఒక్కొక్కరికి రూ.10లక్షల రూపాయలు వచ్చే విధంగా బీమా చేయించినట్లు ఎంపీడీఓ శాస్త్రి తెలిపారు. ఈ బీమాకు అయ్యే ఖర్చును పంచాయతీల నుంచి చెల్లించినట్లు తెలిపారు.

జూనియర్ లైన్‌మెన్లకు పదోన్నతి

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు, ఎర్రుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో జూనియర్ లైన్‌మెన్‌లుగా విధులు నిర్వర్తిస్తున్న పలువురికి మంగళవారం అసిస్టెంట్ లైన్‌మెన్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు వారు పదోన్నతి పత్రాలను వైరా డీఈ హీరాలాల్ వారికి అందజేశారు. ఎర్రుపాలెం సెక్షన్‌కు చెందిన పగడాల వెంకటేశ్వర్లు, షేక్ అఖిల్, తాళ్లూరి వంశీకృష్ణ, మామునూరుకు సెక్షన్ యర్రంశెట్టి రాజేష్, ఆకుల శ్రీనివాసరావు, పెరుమాళ్ల వెంకటరమణారావుకు పదోన్నతులు దక్కాయి. వీరిని మధిర ఏడీఈ అనురాధ, ఏఈలు అనూష, ఆర్.శ్రీనివాసరావులు అభినందించారు.

శాస్త్రీయ నృత్యంలో కూచిపూడిది అగ్రస్థానం

సత్తుపల్లి: భారత శాస్త్రీయ నృత్యాల్లో కూచిపూడి అగ్రస్థానంలో నిలుస్తోందని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో వెంపాటి మోహన్‌రావు కూచిపూడి డాన్స్ అకాడమీ, అనూష ఆధ్వర్యాన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దయానంద్ మాట్లాడుతూ పది నెలల్లో ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటోవర్కర్ల యూనియన్ కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలో మంగళవారం శ్రీవేంకటేశ్వర ఆటో వర్కర్ల యూనియన్ (ఐఎన్‌టీయూసీ) జమలాపురం కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. యూనియన్ ప్రెసిడెంట్‌గా గొండేల రామ నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ దేశిపోగు తిరుపతిరావు, సెక్రెటరీగా బాణవత్ బాలకృష్ణ, కోశాధికారి ఐనం గంగాధర్‌లను ఎన్నికున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

తల్లాడ: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పశువైద్య శాఖా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి నిస్సీజోషి పశువులను పరీక్షించి గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. దూడలకు నట్టల మందు తాగించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ నాగభూషణం, వెంకటేశ్వర్‌రావు, జూనియర్ వెటర్నరీ అధికారులు నాగరాజు, చొక్కారావు, గోపాలమిత్రలు లక్ష్మణ్‌రావు, బాబురావు, వెంకటేశ్వర్లు, రమేష్, సత్యనారాయణ ఉన్నారు.

నేడు అభినందన సభ

వైరా: వైరాలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నేడు ఆర్యవైశ్య కార్పొరేషన్ మొదటి చైర్‌పర్సన్ కల్వ సుజాత అభినందన సభ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఆర్యవైశ్య బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొంటారని విజయవంతం చేయాలని కోరారు.

చర్చి వార్షికోత్సవ వేడుకలు

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కిష్టారం అంబేడ్కర్‌నగర్ కాలనీలో నిర్మించి మౌంట్ కార్మెల్ చర్చి తిరు హృదయ దేవాలయ నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవ ఫాదర్ అగస్టిన్, ఫాదర్ అజయ్, తంబి, సురేష్‌లు హాజరై ప్రార్థనలు చేశారు. ఆశ్రమ సుపీరియర్ కృప, జార్జ్‌ప్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

వర్తక సంఘం అధ్యక్షుడిగా ప్రభాకర్‌రావు



పెనుబల్లి: వర్తక సంఘం మండల అధ్యక్షుడిగా నాగుబండి ప్రభాకర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కొణిజేటి కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడిగా ఆచంటి పుల్లారావు, ట్రెజరర్‌గా కేతేపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా మిట్టపల్లి నరేంద్ర, సహాయ కార్యదర్శిగా పాలెపు సతీష్ ఎన్నికయ్యారు. కమిటీకి జిల్లా నాయకులు ఆచంటి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

నిల్వ నీటితో వ్యాధులు

సత్తుపల్లిటౌన్: ఇంటి పరిసరాలలో తొట్లు, పూల కుండీలు, టైర్లు, ఇతర వస్తువుల్లో నిల్వ నీరు ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాధులకు ఆస్కారం అవుతాయని వైద్య సిబ్బంది అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరావు, శారారాణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

వామ్మో.. వైరా బ్రిడ్జి..

ప్రమాదకరంగా స్టేజీ పినపాక హై లెవల్ వంతెన

- అసలే ఇరుకు ఆపై భారీ గుంతలు..
- నామమాత్రపు మరమ్మతులతో చేతులు దులుపుకుంటున్న అధికారులు
- భయాందోళనతో ప్రయాణాలు



ప్రమాదకరంగా మారిన స్టేజీ పినపాక సమీపంలోని హై లెవల్ వంతెన

వైరారూరల్: వైరా దాటుతున్నామన్న.. లేక వైరా వస్తుందంటే వాహనదారులు భయపడాల్సి వస్తోంది. దీనికి కారణం మండలంలోని స్టేజీ పినపాక గ్రామ సమీపంలో వైరా నదిపై ఉన్న హైలెవల్ వంతెనే. ఈ వంతెనపై ప్రయాణం.. ప్రాణసంకటంగా మారింది. ఈ వంతెన ఖమ్మం–దేవరపల్లి జాతీయ ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉండి తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు నుంచి ఆంధ్రాకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో నిత్యం ఇటుగా భారీ వాహనాలు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. సుమారు 200 మీటర్ల మేరా ఉన్న ఈ వంతెన మీద స్లాబు–స్లాబుకు మధ్యలో ఉన్న జాయింట్ల మీద ఇరువైపులా సుమారు అడుగు, అడుగున్నర లోతులో ఏర్పడిన గుంతలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. అలాగే వంతెన మీద తారు మొత్తం లేచి అధ్వానంగా మారింది.

ఆదమరిస్తే అంతే..

వాహనదారులు దగ్గరకు వెళ్లే వరకు ఈ గుంతలు కనబడడం లేదు. వాహనాలు అదుపు చేసుకునేందుకు ఒక్కసారిగా బ్రేక్‌లు వేయడం, అది గమనించని వెనుక వాహనాలు ముందు వాటిని ఢీకొట్టి ప్రమాదాలకు గురి చేయడం, గంటల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడం ఈ వంతెన మీద ఆనవాయితీగా మారింది. వంతెన మీద ప్రయాణిస్తున్న వాహనదారులకు దగ్గరకు వెళ్లే వరకు కూడా జాయింట్లపై ఏర్పడిన గుంతలు



వంతెనపై ఏర్పడిన గుంతలు

కనబడకపోవడంతో తమ వాహనాలను అదుపు చేసుకునేందుకు ఒక్కసారిగా బ్రేకులు వేసి ప్రమాదాలకు గురవుతున్నారు. అదేవిధంగా అధిక లోడుతో వెళ్లే భారీ వాహనాలు గుంతల వద్ద సడెన్ బ్రేక్ వేయడం దీంతో వాహనంలో మట్టి, రాళ్లు, ఇసుక వంటివి వంతెన మీద పడి గంటల కొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం పరిపాటిగా మారింది.

నామ్‌కేవాస్తేగా మరమ్మతులు..

గత నెల సీఎం రేవంత్‌రెడ్డి వైరా పర్యటనలో భాగంగా సంబంధిత శాఖ అధికారులు కొన్ని నెలల నుంచి జాయింట్ల మీద భారీ గుంతలకు నామమాత్రపు మరమ్మతులు చేసి చేతులు దులుపుకోవడంతో మరల ఆ గుంతలు యథాస్థితికి చేరుకున్నాయి. అలాగే వంతెనకు ఒక వైపు సైడు వాల్సులు విరిగిపో



విరిగిపడిన సైడ్ వాల్

వంతో వాహనదారులకు భయాందోళనకు గురవుతున్న అధికారులు మాత్రం మరమ్మతులు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రాణాలతో చెలగాటలు ఆడుతున్నారని, ప్రాణాలు పోయే వరకు స్పందించరేమో అని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి హైలెవల్ వంతెన జాయింట్ల మీద ఏర్పాడిన గుంతలను శాశ్వత మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

మంత్రులకే తప్పలేదు..

సుమారు నెల రోజుల క్రితం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రైవేటు కార్యక్రమానికి ఏపీ వెళ్తుండగా వంతెనపై లేచిన కంకరతో పొంగులేటి కాన్వాయ్ పంక్చర్ అయ్యింది. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళ్తున్న సమయంలో వంతెనపై ఏర్పడిన గుంతల్లో భారీ లారీ ఇరుక్కుని పోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో తుమ్మల కాన్వాయ్ కొన్ని నిమిషాల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. మంత్రులకే ఇలా ఇబ్బందులకు తప్పకుంటే .. మరి సామాన్య ప్రజల పరిస్థితి ఎంటని పలువురు పేదవిరుస్తున్నారు. పలుమార్లు ట్రాఫిక్‌లో అంబులెన్సులు కూడా చిక్కుకుని బాధితులూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పాలకులు పట్టించుకోవడం లేదు..



అనునిత్యం హైలెవల్ వంతెన మీద పాలకులు రాకపోకలు సాగిస్తున్న వంతెన జాయింట్ల మీద ఏర్పాడిన గుంతలకు మరమ్మతులు చేయించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనదారులకు దగ్గరకు వెళ్లే వరకు కూడా ఈ గుంతలు కనబడట్లేదు. పెనుప్రమాదాలు జరగకముందే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

– ఐనాల రాజీవ్, కేజీ సిరిపురం

భయంభయంగా ప్రయాణం



వంతెన మీద ప్రయాణించాలంటే భయాందోళనగా ఉంటుంది. జాయింట్ల మీద గుంతలు ఏర్పడడంతో వాహనాలను అదుపు చేయడం కష్టంగా ఉంది. ఆ సమయంలో వెనుక నుండి వచ్చే భారీ వాహనాలు ఢీకొట్టి ప్రమాదాలకు గురి చేస్తాయనే భయాందోళన కలుగుతుంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– ముక్కార పుల్లారెడ్డి, దాచాపురం

కారేపల్లి పెద్ద చెరువును కాపాడండి



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

కారేపల్లి: కారేపల్లి పెద్ద చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కారేపల్లి మత్స్యకారులు మంగళవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సింగరేణి (కారేపల్లి) రెవెన్యూ పరిధిలో కారేపల్లి పెద్దచెరువు 184 ఎకరాల్లో విస్తరించి ఉండగా, ఇప్పటికే 60 ఎకరాలు ఆక్రమణకు గురైందని, కొంత మంది అలుగును ధ్వంసం చేసి ఆక్రమణ చేశారన్నారు. దీంతో పాటు పెద్ద చెరువు శిఖం భూమిని ఆక్రమించి, కట్టడాలు నిర్మించటంతో పాటు, సాగు చేస్తున్నారన్నారు. మాజీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లేల నాగేశ్వరరావు, ఎండీ యాకూబ్ అలీ, తొగర శ్రీను, మత్స్యకారుల సంఘం నాయకులు తురక నారాయణ, తురక రాంబాబు, గంగరబోయిన సత్యనారాయణ, పెద్దమ్మ సత్యం, మురళీ, తురక సాంబా, గంగరబోయిన శ్రీను, సంపత్, లచ్చయ్య, రామకృష్ణ ఉన్నారు.

అలుగు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కారేపల్లి పెద్దచెరువు రెండో అలుగును ధ్వంసం చేసి ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి తహశీల్దార్ సంపత్‌కుమార్‌కు మత్స్యకారులు మంగళవారం పిర్యాదు చేశారు. నాయకులు తురక సాంబా, తురక నారాయణ, చింతల సంపత్, బోళ్ల లచ్చయ్య, పెద్దమ్మ పుల్లయ్య, తురక రాంబాబు, అక్కుల శ్రీను, పెద్దమ్మ మల్లేష్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథపై శిక్షణ

బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మిషన్ భగీరథ పథకంపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్ఈ సదాశివకుమార్‌లు సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం మంచినీటి ల్యాబ్ పరీక్షలపై ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ శాస్త్రీ, ఏఈ చంద్రశేఖర్, డీఈ శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వాలు

కొణిజర్ల: ప్రకృతి వైపరీత్యాలు రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. మంగళవారం మండలంలోని గద్దలగూడెంలో సీపీఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో 300 మంది రైతులు పులుల వల్ల, 2,700 మంది ఏనుగుల వల్ల చనిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ పుల్లూరి వెంకటేశ్వర్లు, తేజావత్ సీతారాములు, చల్లా రాములు, కృష్ణ హనుమంతు, భూలక్ష్మి, వంశీ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తుమ్మలపల్లిలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యావీరభద్రం, జిల్లా కమిటీ సభ్యురాలు పారుపల్లి ఝాన్సీ మాట్లాడగా కార్యదర్శి బొడ్డుపల్లి వీరభద్రం, నాయకులు సీహెచ్ కుటుంబరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య ప్రసాద్, నాగమణి, రమాదేవి, బసవయ్య పాల్గొన్నారు.

జమిలి ఎన్నికల నిర్ణయాన్ని విరమించుకోవాలి

పెనుబల్లి: జమిలి ఎన్నికల నినాదాన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నాయకులు ఎస్.అరుణ్‌ప్రతాప్, సీహెచ్ నరసింహారావు, నాగమణి, సత్యం, చిరంజీవి, ఆంజనేయులు, సాయిశేషు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ రేషనలైజేషన్‌లో మార్పు చేయాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

బోనకల్: ఉపాధ్యాయ రేషనలైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక విద్యకు తూట్లు పొడిచేలా ఉన్నాయని, తక్షణమే మార్గదర్శకల్లో మార్పు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చిరునోముల ఉన్నత పాఠశాలలో సంఘం మండల సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షుడు రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయొద్దన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా, నాణ్యమైన విద్య అందేలా విద్యాశాఖ చర్యలు ఉండాలని కోరారు. ఉపాధ్యాయుల ఈపీఎఫ్, గ్రాట్యూటీ డబ్బులు నెలలు గడుస్తున్నా విడుదల చేయకపోవడం, ఉద్యోగ విరమణ చేసిన 6 నెలలకు కూడా పెన్షన్ బిల్లులు మంజూరుకాకపోవడం ఆందోళనకు గురిచేస్తోందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, ఆర్.బ్రహ్మారెడ్డి, సుజాత, రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, రత్నకుమార్, పుల్లయ్య, ఝాన్సీ, భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి, కోటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


బీటెక్ ఫలితాలో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సత్తుపల్లి: జేఎన్‌టీయూ హైదరాబాద్ విడుదల చేసిన బీటెక్ రెండో సంవత్సరం రెండో సెమిస్టర్ ఫలితాల్లో సత్తుపల్లిలోని మిస్ట్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ తదితరులు మంగళవారం అభినందించగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హరికృష్ణ వివరాల వెల్లడించారు. వివిధ విభాగాల్లో ఎన్.అనిత, కె.లతశ్రీ, కె.గౌతమి, ఎన్.నితీస్‌చౌదరి, బి.తేజశ్రీ, షేక్ ఇస్రాత్ ఆర, పి.నాగజ్యోతి, ఆర్.అరుంధతి, పి.ఉష, డి.సూర్యప్రకాష్, ఎం.మహేంద్ర, ఆర్.శివసుందరావు, ఎ.లోకేష్ మెరుగైన ఎస్‌జీపీఏ సాధించగా ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి బి.తేజశ్రీ, ఎండీ.అమీర్ అంజు ప్రతిభ చాటారని తెలిపారు.

స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ



శ్లోక కిరణ్

సత్తుపల్లిరూరల్: ఇటీవల ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి రోల్ స్కేటింగ్ పోటీల్లో సత్తుపల్లి మండలం గంగారంలోని సాయి స్ఫూర్తి డీఏవీ స్కూల్ విద్యార్థిని శ్లోక కిరణ్ ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా శ్లోక కిరణ్ వివిధ విభాగాల్లో బంగారు, వెండి పతకాలు గెలుచుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ టి.శేషసాయి తెలిపారు. పీడీ కె.కుమారస్వామి, పీడీఎం రాంశెట్టిని హానరరీ చైర్మన్, ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, రీజినల్ ఆఫీసర్ జీఆర్‌కే.ప్రసాద్, కళాశాల చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద అభినందించారు.

రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏఓ రాధ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో మంగళవారం రుణమాఫీ కాని రైతుల నుండి ఏఓ ఎం.రాధ దరఖాస్తులు స్వీకరించారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను నేరుగా ఏవో ఆన్‌లైన్ చేశారు. ఏఈవోలు బాలకృష్ణ, కృష్ణకమారి, శ్రీకాంత్, సింధూర్, దుర్గాప్రసన్న, గోపి ఉన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం



మాట్లాడుతున్న ఏపీడీ నూరుద్దీన్

కారేపల్లి: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సెర్ప్(గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) లక్ష్యమని డీఆర్‌డీఓ ఏపీడీ మహమ్మద్ నూరుద్దీన్ తెలిపారు. కారేపల్లిలోని ఇందిరాక్రాంతి పథకం కార్యాలయంలో సెర్ప్ ఉద్యోగులు, వీఓఏలతో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో నూరుద్దీన్ మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రతీ సభ్యురాలికి వడ్డీ లేని రుణాలు అందుతాయని, వీటితో అనుభవం ఉన్న వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదిగేలా పర్యవేక్షిస్తామన్నారు. ఈ పథకం ద్వారా సింగరేణి మండలంలో 900 మందికి లబ్ధి జరగనుందని చెప్పారు. కాగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు వీఓఏలను విధుల నుంచి తొలగించినట్లు ఏపీడీ తెలిపారు. యాప్‌లో సభ్యుల వివరాలను నమోదు చేయడంలో వీఏఓలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలువురికి నష్టం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశర్లు తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో స్వచ్ఛభారత్



కోర్టులో శ్రమదానం చేస్తున్న అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ తదితరులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కోర్టులో మంగళవారం స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్, సబ్‌జడ్జి షేక్ మీరాఖాసీం సాహెబ్ ఆధ్వర్యాన శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చీపుర్లుపట్టి కోర్టు పరిసరాలను ఊడ్చి, మరుగుదొడ్లను శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆడమ్స్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బోయినపల్లి రవికుమార్, న్యాయవాదులు రమేష్, పి.జానికీరామారావు, కృష్ణప్రసాద్, వెంకటకృష్ణ, దాసు, దర్గావలీ, సాంబశివరావు, గోపాలరావు, సూపరింటెండెంట్ రవీంద్ర, సయ్యద్ మహ్మద్‌పాషా, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత



బియ్యం, సరుకులను అందజేస్తున్న నాయకులు

కల్లూరురూరల్: ఖమ్మంలోని వరద బాధితుల సహాయార్థం మండలంలోని ముచ్చవరం, కప్పలబంధం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.10వే ల నగదు, 15.5 క్వింటాళ్ల బియ్యం, 10 బాక్కుల నూనె ప్యాకెట్లు, 200 ఉప్పు ప్యాకెట్లు సేకరించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, నాయకులు, పాల్గొన్నారు.

వరద బాధిత విద్యార్థులకు..



నోట్ పుస్తకాలు అందజేస్తున్న ట్రస్మా సభ్యులు

కొణిజర్ల: ఖమ్మం మున్నేరు వరద బాధిత విద్యార్థులకు వైరా డివిజన్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.20 వేలు విలువైన నోట్ పుస్తకాలను మంగళవారం డీఈఓ సోమశేఖర శర్మకు అందజేశారు.ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం ఉమాశంకరరావు, వైరా డివిజన్ అధ్యక్షుడు బోడేపూడి కిరణ్, సెక్రటరీ నరసింహారావు, ట్రెజరర్ టీకే.ప్రసన్నన్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

వేంసూరు: ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు అమ్మపాలెం పంచాయతీలో సేకరించిన 8 క్వింటాళ్ల బియ్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో బాధితులకు పంపారు.

అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

చింతకాని: అక్రమ నిర్మాణాలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు హెచ్చరించారు. మండల పరిధిలోని గాంధీనగర్‌కాలనీ గ్రామంలో జరుపుతున్న అక్రమ నిర్మాణాలను ఎస్సై, రెవెన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఎస్సై షేక్ నాగుల్‌మీరా, గిర్దావర్ జయకృష్ణ, వీఆర్‌ఏ బాషా పాల్గొన్నారు.

లాభాల వాటా ఘనత ఏఐటీయూసీదే..

సత్తుపల్లిరూరల్: సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని సింగరేణి కాలరీస్ వర్కర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో దారా భీమయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దండు ఆదినారాయణ, జి.వీరస్వామి, గట్టయ్య, దారా భీమయ్య, నర్సింహారావు, సూర్యప్రకాష్, కవి వెంకటేశ్వర్లు, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కారేపల్లి: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కారేపల్లి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన ఫారెస్ట్ అధికారి చాందావత్ సురేష్ కుటుంబాన్ని ఖమ్మంలోని వారి స్వగృహంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు రామ్మూర్తినాయక్, వీరప్రతాప్ తదితరులు ఉన్నారు.

జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ, ఎంపీడీఓ

తల్లాడ: వైరా జోనల్‌స్థాయి క్రీడాపోటీలను మండలంలోని పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో మంగళవారం ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైరా, తల్లాడ, కొణిజర్ల, ఏన్కూరు మండలాల పాఠశాలల విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. గేమ్స్ కన్వీనర్ ప్రసూన,ఝాన్సీ కుమారి, డాన్‌బోస్కో ఫాదర్ ప్రదీప్‌రెడ్డి, పీడీ పాపారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మంగళవారం పోషణ మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. సీడీపీఓ నిర్మల జ్యోతి, ఏసీడీతో పి.మహబూబ్‌ఆలీ, సూపర్‌వైజర్ సత్యావతి, హరీష్, డాక్టర్ గోపి, కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, హెచ్‌ఎం గిరిజ పాల్గొన్నారు.

పిల్లలకు వైద్య పరీక్షలు

సత్తుపల్లిరూరల్: పిల్లల ఎదుగుదల లోపించినట్లైతే ప్రత్యేక పోషకాహారం అందించాలని గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అవినాష్ అన్నారు. పోషణమాసం సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ ఎన్.కనకదుర్గ ఆధ్వర్యాన పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషణ అభియాన్ కో–ఆర్డినేటర్ ప్రసాద్, ఐసీడీఎస్, హెల్త్ సూపర్‌వైజర్లు శారారాణి, సుజాత, రజిని, గంగాజలం, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

వర్గీకరణను అమలు చేయాలి

సత్తుపల్లి: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, కొలికపోగు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక కళాభారతిలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కొర్రపాటి సాల్మన్‌రాజు, గొల్లా ముత్తారావు, శ్రీను, లక్ష్మణ్, తడికమళ్ల దేవదాస్, కోటా ప్రసాద్, దేవన్న, కలపాల ఏసు, ఐ.కృష్ణ, కొండూరు కిరణ్, సర్వేశ్వరరావు, అర్జున్‌రావు, వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ డేను మంగళవారం పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎం.రవీంద్రారెడ్డి



వైరా: విద్యార్థులకు బహుమతులు అందజేత..



సత్తుపల్లిరూరల్: సాయిస్ఫూర్తి కళాశాలలో..



ఏన్కూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..